


కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం | 05 జూన్, 2024 | పేజీలు : 03

# ఎంపిగా బలరాం నాయక్ భారీ మెజారిటీతో గెలుపు

### 3,46,089 ఓట్ల ఆధిక్యతతో భారి మెజారిటీ
### బిఆర్ఎస్ సిట్టింగ్‌ను కాంగ్రెస్ కైవసం

**ప్రజాపక్షం/మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:** అంతా ఊహించినట్లే మాజీ కేంద్ర మంత్రి, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్ధి పోరిక బలరాం నాయక్ మరోసారి ఎంపీ అయ్యారు. అయితే ఉహించినదాని కంటే కూడా అత్యధిక ఓట్ల మెజార్టీతో విజయాన్ని సొంతం చేసుకుని ఈ నియోజకవర్గంలో చరిత్ర సృష్టించారు. లక్ష, రెండు లక్షల మెజార్టీ వస్తుందని భావించిన కాంగ్రెస్ నాయకుల అంచనాలకు మించి బలరాం నాయక్‌ను పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి అంతకు మించి దాదాపు 3.50 లక్షల ఓట్ల మెజార్టీతో విజయాన్ని చేకూర్చి ఈ నియోజకవర్గం కాంగ్రెస్ కంచుకోటగా నిలిపారడంలో అతిశయోక్తి కాదు. బలరాం నాయక్ విజయ దుందుభి మోగించడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో సంబురాలు అంబురాన్ని అంటాయి. బాణాసంచా పేలుస్తూ మిఠాయిలు తినిపిస్తూ ఆనందోత్సహాల మధ్య గెలుపు పండుగను చేసుకున్నారు.

**మొదటి రౌంట్ నుంచి మెజార్టీనే..**

మహబూబాబాద్ పట్టణంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహించిన పార్లమెంట్ నియొజకవర్గ ఓట్ల లెక్కింపు ప్రక్రియలో అన్ని రౌండ్లలో కాంగ్రెస్ అభ్యర్ధి పోరిక బలరాం నాయక్ మెజార్టీని ప్రదర్శించడం విశేషం. ఏ రౌండ్‌లోనూ ప్రధాన ప్రత్యర్థి అయిన బిఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎంపీ మాలోతు కవిత కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్‌కు సరైన పోటీ ఇవ్వలేదనే చెప్పవచ్చు. దీంతోనే తన ఓటమి ఖాయం అని భావించి నాలుగైదు రౌండ్లు మాత్రమే కౌంటింగ్ కేంద్రంలో ఉన్న ఆమె తర్వాత అక్కడినుంచి బయటకు వెళ్లిపోయారు. మొదటి రౌండ్‌లో పోరిక బలరాం నాయక్‌కు 29,864 ఓట్లు వస్తే, బీఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎంపీ మాలోతు కవితకు 13,852 ఓట్లు, బిజెపి అభ్యర్థి అజ్మీరా సీతారాం నాయక్‌కు 5,938 ఓట్లు వచ్చాయి. ఈ తొలి రౌండ్‌లోనే బలరాంకు 16,012 ఓట్ల మెజార్టీతో ఖాతా ప్రారంభించారు. అదే రీతిలో 22 రౌండ్లలో జరిగిన ఓట్ల లెక్కింపు ప్రతీ రౌండులోనూ బలరాం నాయక్ తన ఆధీక్యతను ప్రదర్శిస్తూ 21వ రౌండ్ పూర్తి అయ్యే సరికి మొత్తం 10,83,204 ఓట్లు లెక్కించగా , అందులో కాంగ్రెస్ అభ్యర్థి పొరిక బలరాం నాయక్‌కు 6,05,359 ఓట్లు వచ్చాయి. బీఆర్ఎస్ అభ్యర్థి మాలోతు కవితకు 2,61,145 ఓట్లు, బిజెపి అభ్యర్థి అజ్మీరా సీతారాం నాయక్‌కు 1,08,595 ఓట్లు సాధించగలిగారు. బలరాం



నాయక్‌కు మొత్తంగా 3,44,214 ఓట్ల మెజార్టీని సాధించి ఈ పార్లమెంట్ నియోజకవర్గంలో ఆయన సరికొత్త మెజార్టీ రికార్డును నెలకొల్పిన ఘనత సాధించారు. కాగా 22వ రౌండ్ ముగిసేసరికి బలరాంనాయక్‌కు 6,08,505 ఓట్లు రాగా, మాలోతు కవితకు 2,62,416ఓట్లు, సీతారాం నాయక్‌కు 1,08,775 ఓట్లు లభించాయి. దీంతో 3,46, 089 ఓట్ల ఆధిక్యత బలరాం నాయక్ సాధించారు.

**పార్టీ శ్రేణుల సంబురాలు..**

బలరాం నాయక్ అఖండ విజయం సాధించడం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అనందం వ్యక్తం చేస్తూ బాణా సంచా కాలుస్తూ, మిఠాయిలు పంచి పెడుతూ సంబురాలు చేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, డాక్టర్ రాంచంద్రునాయక్, డాక్టర్ మురళీనాయక్, డాక్టర్ తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ అద్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, పిసిసి అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్‌చందర్, పిసిసి ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్‌రెడ్డి, గంటా సంజీవరెడ్డి, మూల మధుకర్ రెడ్డి, బండి వెంకట్‌రెడ్డి, ఘనపురపు అంజయ్యతో పాటు పలువురు సీనియర్ నాయకులు, పార్టీ అభిమానులు, పార్టీ కార్యకర్తలు బలరాం నాయక్‌ను కలిసి పుష్పగుచ్చాలు అందించి శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో విజయోత్సవ ర్యాలీని నిర్వహించలేక పోయారు.

## మహిళల రక్షణకు
# కొత్త చట్టాలు రావాలి


### ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా కార్యదర్శి సుగుణ



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** దేశంలో మహిళలపై ఇంకా వివక్ష కొనసాగుతుందని, దాడులు హత్యాచారాల పై ఈ ప్రభుత్వాలు కొత్త చట్టాలను తెచ్చి దోషులను కఠినంగా శిక్షించాలని భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యా) జిల్లా కార్యదర్శి కొరిమి సుగుణ డిమాండ్ చేశారు. మంగళవారం రోజున మహిళా సమాఖ్య 70వ వార్షికోత్సవం సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు పొన్నగంటి లావణ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. స్థానిక జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఏఐటీయూసీ కొమురయ్య భవన్ లో జెండా ఆవిష్కరణ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుగుణ మాట్లాడుతూ, దేశంలో మహిళల పట్ల ఏర్పడినటువంటి చులకన భావాన్ని అసమానతలను తొలగించి సమానత్వాన్ని శాంతిని, అభివృద్ధిని, సాధించాలనే ధ్యేయంతో జూన్ 61954 లో భారత జాతీయ మహిళా సమాఖ్య ఏర్పడిందని సుగుణ అన్నారు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా బాల్య వివాహాల నిషేధానికై వరకట్న నిషేధం కొరకు నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని స్త్రీలపై అత్యాచారాలను అరికట్టాలని పోరాడిన సంఘం ఎన్ఎఫ్ఐడబ్ల్యా అని తెలిపారు. దేశంలో ఇంకా మహిళలను చిన్నచూపు చూస్తున్నారని చట్టసభల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని పేర్కొన్నారు. మతోన్మాద పార్టీలో పాలనలో మహిళలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మహిళలపై పసిపిల్లలు హింస పెరిగిపోయిందని దీనికి ఉదాహరణ మణిపూర్ ఘటన అని గుర్తు చేశారు. మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ దేవుడి పేరుమీద ఓట్లు దండుకుంటున్న బీజేపీని మతతత్వ విధానాలను ఎండగట్టాలని అన్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వాలు మహిళల పట్ల జరుగుతున్న దాడులు అత్యాచారాలపై కఠిన శిక్షలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు పొన్నగంటి లావణ్య, పెద్దమాముల సంధ్య, బొల్లి లావణ్య, పద్మ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# గులాబీ కంచుకోటకు బీటలు

### సిద్దిపేట జిల్లాలో భారీగా పెరిగిన బిజెపి ఓట్లు
### మెదక్ పార్లమెంట్‌లో రఘునందన్‌రావు విజయం



ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి : మెదక్ పార్లమెంట్ ఎన్నికలు హోరాహోరీగా సాగినప్పటికి చివరికి విజయం బిజెపి అభ్యర్థి రఘునందన్‌రావునవు వరించింది. రఘునందన్‌రావు సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధుపై 39139వేలకు పైగా మెజార్టీతో విజయం సాధించారు. మెదక్ పార్లమెంట్ నియోజక వర్గం సిద్దిపేట జిల్లాలోని సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక నియోజక వర్గాలతో పాటు మెదక్ జిల్లాలో మెదక్, నర్సాపూర్, సంగారెడ్డి జిల్లాలో సంగారెడ్డి, పటన్‌చెరు ఏడు నియోజక వర్గాల్లో విస్తరించింది. ఇందులో ఆరు నియోజవర్గాల్లో బిఆర్ఎస్ పార్టీ ఎంఎల్ఎలు అధికారంలో ఉండగా, మెదక్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. మెదక్ పార్లమెంట్‌లో ఏ ఒక్క అసెంబ్లీలో అధికారంలోని బిజెపి అనూహ్యంగా పుంజుకొని కమలం విరబుసింది. 2018 ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్‌పై 3 లక్షల పైగా మెజార్టీతో విజయం సాధించారు. ఇందులో సిద్దిపేట జిల్లానే 1,83,772 ఓట్ల మెజార్టీని ఇచ్చింది. 2024 మెదక్ పార్లమెంట్‌లో 1,45,360 ఓట్ల మెజార్టీతో కోల్పోయి, కేవలం 38,412 ఓట్లకే పరిమితమైంది. గులాబీ కంచుకోట, తెలంగాణ పురిటిగడ్డ సిద్దిపేటలో బిఆర్ఎస్ పార్టీ కేవలం 2678 ఓట్ల మెజార్టీకే పరిమితం కావటం రాజకీయ విశ్లేషకులను సైతం ఆశ్చర్యకితుల్ని చేసింది. 2019 ఎన్నికల్లో సిద్దిపేట నియోజకవర్గంలో 1,42,323 ఓట్లు పోలింగ్ కాగా, బిఆర్ఎస్ 78,102 ఓట్లు, బిజెపి 30,995 ఓట్లు, కాంగ్రెస్‌కు 30,051 ఓట్లకు పరిమితమైంది. అప్పుడు 47,107 మెజార్టీ సిద్దిపేట ఇచ్చింది. ఈసారి ఎన్నికల్లో 1,74,969 ఓట్లు పోలింగ్ కాగ బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామ్‌రెడ్డి 65,501, బిజెపి అభ్యర్థి రఘునందన్‌రావు 62,823 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధుకు 33,174 ఓట్లు రాగా బిఆర్ఎస్ కేవలం 2,678 మెజార్టీ ఓట్లకే పరిమితమైంది. గత ఎన్నికల కంటే 44.429 మేజార్టీ తక్కువగా వచ్చింది. దుబ్బాక నియోజకవర్గంలో 2018 ఎన్నికల్లో 1,46,170 పోలింగ్ కాగా బిఆర్ఎస్‌కు 82,024 ఓట్లు, కాంగ్రెస్‌కు 20,091ఓట్లు , బిజెపికి 29,546 ఓట్లు వచ్చాయి. బిఆర్ఎస్ అప్పుడు 52,478 ఓట మెజార్టీ వచ్చింది. 2024 ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు 66,714 ఓట్లు, బిజెపికి 50,873 ఓట్లు, కాంగ్రెస్‌కు 31,641 ఓట్లు రాగా మెజార్టీ 15,841 మెజార్టీ వచ్చింది. గత పార్లమెంట్ ఎన్నికల కంటే 36,637 మెజార్టీ ఓట్లను కోల్పోయింది. గజ్వేల్ నియోజకవర్గంలో 2018 ఎన్నికల్లో 1,90,896 ఓట్లు పోలింగ్ కాగా బిఆర్ఎస్‌కు 1,18,837 ఓట్లు, కాంగ్రెస్‌కు 34,650 ఓట్లు, బిజెపికి 21,513 ఓట్లు రాగా 84,187 ఓట్ల మెజార్టీ వచ్చింది. 2024 ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు 85,432 ఓట్లు, కాంగ్రెస్‌కు 65,539 ఓట్లు, బిజెపికి 56,811 వచ్చాయి. కేవలం 19,893 మెజార్టీ పరిమితం కాగా, 64,424 ఓట్ల మెజార్టీని కోల్పోయింది. అనూహ్యంగా సిద్దిపేట జిల్లాలో గత పార్లమెంట్ ఎన్నికల కంటే బిజెపి, కాంగ్రెస్ పార్టీలు బలపడ్డాయి. బిజెపి పార్టీ గత పార్లమెంట్ ఎన్నికల కంటే 78,453 ఓట్లు అధికంగా సాధించగా, కాంగ్రెస్ పార్టీ 43,407 ఓట్లను అధికంగా సాధించింది. బిఆర్ఎస్ పార్టీ పురిటిగడ్డ, గులాబీ కోటలో అనూహ్యంగా 1.45. 360 ఓట్ల మెజార్టీని కోల్పోయింది. సిద్దిపేట జిల్లా ఓటర్లు కీలకంగా వ్యవహరించి బిజెపికి మద్దతు ఇవ్వటం వల్లనే మెదక్ కోటపై కాషాయ జెండా ఎగిరిందని చెప్పక తప్పదు. గులాబీ కంచుకోటకు బీటలు పడటం, లక్ష .45వేలకు పైగా ఓట్లు కోల్పోవటం రాజకీయ విశ్లేషకులు సైతం ఆశ్చర్యానికి గురిచేసింది. బిఆర్ఎస్ నాయకులు తాము ఎక్కడ పొరపాటు చేశామా అని బేరీజు వేసుకుంటున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామ్‌రెడ్డి ఎంపికనే ప్రధాన తప్పిదమని రాజకీయ విశ్లేషకులు చర్చించుకున్నట్లు సమాచారం. ఇప్పటికైన గులాబీ శ్రేణులు మెల్కోని తప్పిదాలు సరిదిద్దుకోటుంటే బిఆర్ఎస్ పార్టీ మనుగడకే ప్రమాదమని పలువురు చర్చిస్తున్నారు.

## మెగా హెల్త్ క్యాంపు



ప్రజాపక్షం/మంగపేట : ములుగు జిల్లా మంగపేట మండలంలో మంగళవారం బుచ్చంపేట గ్రామంలో జనరల్ బాప్టిస్ట్ మినిస్ట్రీ (జిబిఎం) సౌజన్యంతో మండల పాస్టర్స్ ఫెలోషిప్ వారి ఆధ్వర్యంలో మెగా ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో మండలంలోని 25 గ్రామ పంచాయితీలలో ప్రజలు వివిధ రకాలైన అనారోగ్యంతో బాధపడుతూ ఉన్నవాళ్లకు మందులు ఉచితంగా సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పగిడిపెల్లి వెంకటేశ్వర్లు, పిఏసిఎస్ డైరెక్టర్ చిట్టీమల్ల రజిత సమ్మయ్య, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బూర్గుల వెంకటమల్లు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాటూరి నాగయ్య, కాంగ్రెస్ నాయకులు పల్లె శోభన్ బాబు, పత్తి ఎల్లయ్య, పూజారి యాకాంతం, మద్దెల రాజు, ప్రజలు అధిక సంఖ్యలో మెగా హెల్త్ కాంప్ లో పాల్గొని విజయవంతం చేశారు.

## ఎంఆర్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నరేష్



ప్రజాపక్షం/మల్హర్ : మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కేసారపు నరేష్ ను జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించారు. సోమవారం హనుమకొండలో జరిగిన తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు గోవింద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నరేష్ను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా నరేష్ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు గోవింద్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మానవత్వం చాటుకున్న ఇసుక క్వారీ కార్మికులు



ప్రజాపక్షం/మంగపేట : ములుగు జిల్లా మంగపేట మండలం పొదుమూరు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నడుస్తున్నటువంటి ఇసుక క్వారీ అక్వారీలో పని చేస్తున్నటువంటి గంపోనీగూడెం గ్రామానికి చెందిన చామకూరి సోమయ్య చిన్న కుమారుడు చామకూరి రాము (30)వడ దెబ్బ తగిలి మరణించగా రాము కుటుంబానికి ఇసుక క్వారీలో పని చేస్తున్నటువంటి మంగపేట పొదుమూరు తోటి కార్మికులు అందరు మంగళవారం వారి కుటుంబానికి ఒక రోజు సంఘానికి వచ్చే వేతనంలో పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి తోటి కార్మికుని కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఇసుక క్వారీ కార్మికులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి నగదు అందజేత

ప్రజాపక్షం/కాళేశ్వరం : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం హనుమాన్ ఆలయ అభివృద్ధి కోసం మంగళవారం కాటారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ గుండేటి లిల్లేష్ రూ.50000 వేల నగదు ఆలయ వ్యవస్థాపక పూజారి మాడుగుల బాపుశర్మకు అందజేశారు.

# భారీ మెజారిటీతో కావ్య గెలుపొందడం హర్షణీయం

### ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి

ప్రజాపక్షం/తొర్రూరు : పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య భారీ మెజారిటీతో గెలుపొందడం హర్షణీయమని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరాజేందర్‌రెడ్డితో పాటు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఝాన్సీ రాజేందర్‌రెడ్డిలు మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో 56,883 ఓట్లు పాలకుర్తి నియోజకవర్గం నుండి అందించిన నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై ప్రజలు అవగాహనతో ఉండి వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో డాక్టర్ కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించిన ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఇదే జోష్‌తో ప్రతీ ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలన్నారు. వరంగల్ ఎంపీగా కడియం కావ్య భారీ మెజారిటీతో గెలుపొందడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణ కేంద్రంలో బాణాసంచాలు కాల్చి, స్వీట్లు తినిపిస్తూ సంబరాలు నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు తిరుపతిరెడ్డి, విజయపాల్‌రెడ్డి, సుంచు సంతోష్, హామ్యానాయక్, సోమ రాజశేఖర్, పెదగాని సోమయ్య, ప్రవీణ్‌రావు, జినుగ సురేందర్‌రెడ్డి, అచ్చిరెడ్డి, విక్రంరెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తాపడి.. మహిళ మృతి



ప్రజాపక్షం/రఘునాథపల్లి: ట్రాక్టర్ బోల్తాపడి మహిళ మృతిచెందిన సంఘటన మండలంలోని ఆంధ్రతండాలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరా ప్రకారం గ్రామానికి చెందిన భూక్య గణేష్‌మంగమ్మ (40) దంపతులకు ఆంధ్రతండా గ్రామశివారులోని గుట్ట సమీపంలో మూడు ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. ఈ భూమిలోకి వెళ్లడానికి దాయాదులతో పాటు గణేష్ వ్యవసాయ క్షేత్రంలోకి వెల్లడానికి పొత్తుల దారి ఉంది. ఇదే క్రమంలో గ్రామానికి చెందిన మాలోతు శినాద్రి, ధరావత్ బిల్యా ట్రాక్టర్ సహాయంతో పొత్తుల రోడ్డుకు మట్టిని పోస్తున్నారు. దీంతో మంగమ్మ అక్కడికి వెళ్లి ఎందుకు మట్టి పోస్తున్నారని అడ్డు పడింది. మట్టి పోస్తున్న బిల్యా కుమారుడు రవీందర్, శినాద్రి, మాలోతు కాళీ ముగ్గురు కలిసి మంగమ్మతో గొడవ పడి నెట్టివేశారు. దీంతో మంగమ్మ కింద పడడంతో ట్రాక్టర్‌లో ఉన్న మట్టిని కిందకు పోయమని బిల్యా తన కుమారుడైన రవీంద ర్‌కు సైగ చేయగా వెంటనే మట్టిని కిందకు పోసేందుకు ట్రాక్టర్ జాకీని లేపగా మట్టి కింద పడడంతో పాటు ట్రాక్టర్ ట్రాలీ బోల్తాపడి మంగమ్మ మీద పడడంతో ఆమె అక్కడికక్కడే మృతిచెందింది. మృతురాలికి భర్త, ఇద్దరు కుమారులున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ దూదిమెట్ల నరేష్ యాదవ్ తెలిపారు.

# ఎల్ఇడి స్క్రీన్ ఏర్పాటుపై ప్రజల హర్షం



ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : పార్లమెంటు ఎన్నికల ఫలితాలను వీక్షించడానికి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు జిల్లా కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సెంటర్లో లో అధికారులు ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేయడంపై భూపాలపల్లి పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం కేంద్ర ఎన్నికల సంఘం లోక్ సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు చేపట్టిన నేపథ్యంలో భూపాలపల్లి పట్టణ ప్రజలు ఎన్నికల ఫలితాలను వీక్షించేందుకు వీలుగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశాల మేరకు ఎల్ఈడి స్క్రీన్ తో పాటు టెంట్లు, కుర్చీలు, మంచినీరు, అత్యవసర మందులను అందుబాటులో ఉంచినట్లు డిపిఆర్వో శీలం శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల ఫలితాలను వీక్షించడానికి వచ్చిన ప్రజలు మాట్లాడుతూ, ఎన్నో పనులలో దూర ప్రయాణాలు చేసే ప్రయాణికులకు, రోడ్లపై చిన్న చిన్న దుకాణాలు నడుపుకునే చిరువ్యాపారులు, ఆటో కార్మికులకు, వాహన దారులకు పార్లమెంటు ఎన్నికల ఫలితాలను వీక్షించేందుకు వీలుగా జిల్లా కలెక్టర్ ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.

# మావోయిస్టులకు ప్రజా ఆగ్రహం

### ఏసు కుటుంబానికి న్యాయం చేయాలంటు ర్యాలీ



ప్రజాపక్షం/వాజేడు ; ప్రజల కోసమే అడవి బాట పట్టి ప్రజా పోరాటాలు నిర్వహిస్తున్నమంటు చెప్పుకునే మావోయిస్టులకు ప్రజా ఆగ్రహం తప్పడం లేదు. పోలీసులే లక్ష్యంగా పెట్టుకొని అటవీ ప్రాంతంలో అమర్చిన మందు పాతర పేలి అమాయకుడు బలి కావడంతో వారి కుటుంబ సభ్యులతో పాటు బంధువులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రెజర్ బాంబు పేలి మృత్యువాత పడిన ఏసు కుటుంబానికి న్యాయం చేయాలంటూ మంగళవారం వాజేడు మండల పరిధిలోని జగన్నాధపురం వై జంక్షన్ నుండి హనుమాన్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మావోయిస్టులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రజా పోరాటం అంటే అమాయకులను బలి తీయడమేనా అటవీ ప్రాంతంలో స్వేచ్ఛగా తిరిగే హక్కు ఏజెన్సీ వాసులకు లేదా అంటూ నినాదాలు చేశారు. ఏసు మృతిపై ప్రజా సంఘాలు స్పందించి తన కుటుంబానికి న్యాయం జరిగే విధంగా పోరాటం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏసు కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కారు పార్టీ మినహా అన్ని రాజకీయ పక్షాలు ఆనందంలో...

ప్రజాపక్షం/నెక్కొండ: మంగళవారం దేశవ్యాప్తంగా పార్లమెంట్ శాసనసభ ఎన్నికలలో ఫలితాలలో మిశ్రమ ఫలితాలు రావడంతో వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎంపిగా బలరాంనాయక్ గెలవడం కేంద్రంలో 230 సీట్లు దాకా కాంగ్రెస్ గెలుచుకోవడంతో 8 ఎంపి స్థానాలను రాష్ట్రంలో గెలుచుకోవడంతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. అదేవిధంగా బిజెపి కేంద్రంలో మరల బిజెపి అధికారంలోకి రావడం, రాష్ట్రంలో తొలిసారి ఎక్కువ స్థానాలు గెలుచుకోవడంతో ఆ పార్టీ శ్రేణులు సైతం ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్, బిజెపి శ్రేణులు కేకులు కట్ చేసుకొని మిఠాయిలు పంపిణీ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఇక మొన్నటి వరకు రాష్ట్రంలో ఒక వెలుగు వెలిగిన కారు పార్టీ ఒక్క సీటుకు కూడా రాకుండా కరుమరుగై పోవడంతో ఆ పార్టీ శ్రేణులు నైరాశ్యంలో పడిపోయారు.

# కడియం కావ్యకు అభినందనలు

### బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు



ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : వరంగల్ పార్లమెంటు స్థానానికి ఇండియా కూటమి బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య విజయం సాధించినందుకు బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు హర్షం వ్యక్తం చేశారు. ప్రత్యర్థి పార్టీల దుష్ప్రచారాన్ని ఎదుర్కొని ప్రజల విశ్వాసాన్ని చూరగొని అత్యధిక మెజార్టీతో విజయ బావుట ఎగరేసినందుకు కావ్యకు అభినందనలు తెలిపారు. కావ్య విజయం కోసం కృషి చేసిన, ఓట్లు వేసి గెలిపించిన వారందరికీ అభినందనలు తెలిపారు. వరంగల్, హన్మకొండ జిల్లాల అభివృద్ధి కోసం ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నీతి నిజాయితీగా, అంకితభావంతో కృషి చేసి ఆదర్శంగా నిలవాలని, ప్రజల మనోభావాలను పార్లమెంటు ప్రతిబింబించేయాలని, ప్రజా గొంతుగా ఉండాలని కావ్యకు వెంకట్రాములు విజ్ఞప్తి చేశారు.

## దశాబ్ది ఉత్సవాలలో జర్నలిస్టులకు సత్కారం



ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ : తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా హన్మకొండ హంటర్ రోడ్‌లోని డికన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న పలువురు జర్నలిస్టులను ఘనంగా సత్కరించారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్,సీతక్క, ప్రొఫెసర్ కోదండరామ్ పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజాపక్షం జిల్లా ప్రతినిధి తోట సుధాకర్, సీనియర్ జర్నలిస్టులు గడ్డం కేశవమూర్తి, వేముల సదానందం,ఎన్ఎస్ రావు,శోభన్,వెంకట్ తదితరులను సత్కరించారు.

## చంద్రబాబుకు టిడిపి నాయకుల అభినందనలు



ప్రజాపక్షం/ఆత్మకూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నూతన ముఖ్యమంత్రి కబోతున్న చంద్రబాబు నాయుడికి పరకాల నియోజకవర్గ టిడిపి నాయకులు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా పరకాల నియోజకవర్గ బాధ్యులు కందుకూరి నరేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో అరాచక పాలనకు అంతం పలికి నీతికి, నిజాయితీకి, ప్రజల తరుపున పాలించే నాయకునికి పట్టం కట్టినందుకు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అభినందనలు తెలిపారు.అభినందనలు తెలిపిన వారిలో వరంగల్ పార్లమెంట్ కార్యదర్శి కేడాసి స్వామి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి నల్ల రవి, ఆత్మకూరు మండల అధ్యక్షులు గోనె మధుకర్, మండల ప్రధాన కార్యదర్శి పెల్లి రమణ, నాయకులు చిదురాల రామన్న, ఆంజనేయులు, తెలుగు యువత నాయకులు కొక్కొరకొండ కుమారస్వామి, నీలం పరుశరాములు, సిద్దోజు రాజమౌళి, గీసుకొండ మండల అధ్యక్షులు తాటి సాంబశివ రావు, సాంబరెడ్డి, రాజమౌళి, సమ్మయ్య, తదితరులు ఉన్నారు.

## 8న ముస్లిం వివాహ పరిచయ వేదిక

ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ : ఈ నెల 8న మైనారిటీ ఇంటలెక్చువల్ ఫోరమ్ ఆధ్వర్యంలో మెగా దూబదూ ములాఖత్ పేరుతో ఉచిత వివాహ పరిచయ వేదిక నిర్వహించడం జరుగుతుందని మైనారిటీ ఇంటలెక్చువల్ ఫోరమ్ కన్వీనర్ అనీష్ సిద్దిఖీ ఒక ప్రకటనలో తెలిపారు. హనుమకొండ ములుగు రోడ్డులోని ముస్లిం కమ్యూనిటి సెంటర్‌లో 8న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ అవకాశాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ముస్లిం యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు 99087 63454, 98490 12987 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

## శ్రీనివాస్‌కు ఎలాంటి సంబంధం లేదు

**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్** : నేషనల్ హ్యూమన్ రైట్స్ చిల్డ్రన్ అండ్ ఉమెన్ ఎంపవర్మెంటు ఆర్గనైజేషన్ నుంచి సహాయ కార్యదర్శిగా కొనసాగుతున్న బయ్యారం గ్రామానికి చెందిన గోనె శ్రీనివాస్‌ను ఆ బాధ్యతల నుంచి తొలగించినట్లు ఎన్‌హెచ్‌ఆర్‌సీ డబ్ల్యూఈఓ ఛైర్మన్ మొయినోద్దీన్ విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా మొయినోద్దీన్ మాట్లాడుతూ.. గోనె శ్రీనివాస్ అనే వ్యక్తి ఆర్గనైజేషన్ కార్యకలాపాలను తన సొంత పనులకు వాడుకుంటున్నట్లు అలాగే ఆర్గనైజేషన్ నియమ నిబంధనల విషయంలో అవకతవకలకు పాల్పడినట్లు సమాచారం తెలియడంతో ఆయనను ఆ పదవి నుంచి తొలగిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి నుంచి ఆర్గనైజేషన్‌కు,అతనికి ఎలాంటి లావాదేవీలు, సత్సంబంధాలు ఉండబోవని ఛైర్మన్ తెలిపారు. సంస్థ పేరిట సభ్యులెవరైనా స్వార్థ ప్రయోజనం కోసం ఆర్గనైజేషన్ పేరు వాడుకున్నట్లు సమాచారం అందితే వారిని సంస్థ నుంచి తొలగించి వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని ఛైర్మన్ మొయినోద్దీన్ తెలిపారు.

## పిడుగు పాటుతో వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/మల్హర్** : పిడుగు పాటుతో వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని మల్లారంలో చోటు చేసుకుంది. మంగళవారం నేరేడుగొమ్మ మల్లులావు (52) సాయంత్రం ఆయిల్ ఫామ్ తోట వద్దకు వెళ్లాడు. అదే సమయంలో ఈదురు గాలులతో కూడిన వర్షం ప్రారంభమైంది. పంటను పశువుల నుంచి కాపాడుకునేందుకు వెళ్లిన మల్లులావు పై పిడుగు పడటంతో అక్కడిక్కడే మృతి చెందాడు. రాత్రి కావస్తున్న మల్లులావు ఇంటికి రాక పోవడంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు తోట వద్దకు వెళ్లి చూడగా పిడుగు పాటుకు గురై అప్పటికే మృతి చెందినట్లు వారు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపు.. ప్రజల గెలుపు

### కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రామారావు



**ప్రజాపక్షం/ గార్ల** : కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ విజయం ఇది ప్రజల విజయమని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దనియాకుల రామారావు అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికై కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందని తెలిపారు. బలరాం నాయక్ ఘన విజయంతో మంగళ వారం నాడు స్థానిక నెహ్రు సెంటర్ కూడలిలో కాంగ్రెస్ శేణులు బానాసంచా కాల్చి సంభరాలు చేసుకున్నారు. మహబుబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ఘన విజయం సాదించడంలో ఇల్లందు శాసన సభ్యుడు కోరం కనకయ్య సారధ్యంలో మండలంలో మొత్తం 21603 ఓట్లకు గాను 14,306 ఓట్ల మేజారిటి సాదించామన్నారు. ఈ ఘన విజయాని కృషి చేసిన మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులకు ప్రజా ప్రతినిధులకు కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలకు కూటమి మిత్రులైన సిపిఐ ,సిపిఎం, పార్టీల నాయకులకు శ్రేణులకు దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి జాటోత్ జాన్సిలక్ష్మి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుండా వెంకట్ రెడ్డి , తాళ్ళపల్లి కృష్ణ గౌడ్, సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ , సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న , మాజీ ఎంపిపి మాలోత్ అర్జున, షేక్ యాకూబ్ పాష ,మేరుగు వినోద ,సిపిఐ నాయకులు పోతుల నరసింహారావు తదితరులు పాల్గోన్నారు.



## కాటమయ్య ఉత్సవాలకు హాజరైన మోకుదెబ్బ నాయకులు



**ప్రజాపక్షం/ఖానాపురం** : వరంగల్ జిల్లా నర్సంపేట డివిజన్ ఖానాపురం మండలంలోని మంగళవారిపేట గ్రామంలో గౌడ కులస్థుల ఆరాధ్య దేవుడు శ్రీ కంఠ మహేశ్వరుడి ఉత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్‌గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో మోకుదెబ్బ నాయకులు రమేష్‌గౌడ్‌కు కంఠ మహేశ్వరుని సన్నిధిలో శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఆదివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో తోరణ మహోత్సవం, సోమవారం ఉదయం జల బిందెలతో మహిళలు, పురుషులు పెద్ద యెత్తున తరలివచ్చి కంఠ మహేశ్వరస్వామి, రేణుక ఎల్లమ్మ, వనం మైసమ్మ దేవతలకు భక్తి శ్రద్దలతో అభిషేకం పూజలు నిర్వహించారు. సోమవారం సాయంత్రం గౌడ కులస్థులు బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా ఆలయానికి వచ్చి బోనాలు సమర్పించారు. మంగళవారం ఆలయంలో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంగళవారిపేట గౌడ సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు కొయ్యడి మల్లేశం గౌడ్, మక్కా పెద్ద వెంకన్నగౌడ్, తొట్ల వెంకటేష్ గౌడ్, తాళ్లపెల్లి పెద్ద కుమార్, బొమ్మగాని నవీన్‌గౌడ్, చిన్న కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నేతల సంబరాలు



**ప్రజాపక్షం/మనోహరాబాద్** :మెదక్ పార్లమెంట్ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు ఘన విజయం సాధించడంతో మనోహరాబాద్ మండలంలోని బిజెపి నాయకులు అంతా కలిసి మండలంలోని దండుపల్లి చౌరస్తా వద్ద సంతోషంతో పటాసులు కాల్చి, మిఠాయిలు పంచుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కమ్మరి నరేంద్ర చారి, తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్, రాష్ట్ర నాయకులు భాషబోయిన చంద్రశేఖర్ ముదిరాజ్ లు మాట్లాడుతూ భారత దేశంలో చరిత్రను తిరగరాసే విధంగా మూడోసారి మన ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీని, భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయబోతోందిని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జక్కిడి నరేందర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు గౌరారం జగన్ గౌడ్, నరసింహ, వెంకటేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/రఘునాథపల్లి**: ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపి పార్టీ గతంలో కన్నా రెట్టింపు సీట్లు గెలవడం పట్ల బీజేపి మండల పార్టీ అధ్యక్షుడు పుప్పాల వేణు కుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో బీజేపి శ్రేణులతో కలిసి బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపి పార్టీకి ఓట్ల శాతం గణనీయంగా పెరగడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ముత్యాలు యాదవ్, కల్పగురి ప్రభాకర్, మంద వెంకటేశం, మర్కాల వెంకటరెడ్డి, సాయిరెడ్డి, విజయ భాస్కర్‌రెడ్డి, బీజేపి మండల ప్రధాన కార్యదర్శి దైఆల రంజిత్, నల్ల వాసుదేవ రెడ్డి, గాదె ఉపేందర్, ద్యావర రాజు, బొల్లరాజ్‌కుమార్, అఖిల్, భూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/రామాయంపేట** : బీజేపీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్‌రావు గెలుపుతో రామాయంపేటలో ఆపార్టీ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. మంగళవారం జరిగిన ఎన్నికల కౌంటింగ్ ఫలితాలు బీజేపీ, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల మధ్య హోరాహోరిగా జరిగినా తుదకు బీజేపీ అభ్యర్థి విజయం సాదించారు. దీంతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. మోదీ మరోసారి ప్రదాని కావడం తథ్యమని వారు దీమా వ్యక్తం చేశారు. ఉదయం నుండి సాయంత్రం వరకు కొనసాగిన ఫలితాలు ఆయా పార్టీల నేతలను టెన్షన్‌కు గురిచేశాయని చెప్పవచ్చు.



**ప్రజాపక్షం/మద్దూరు/–ధూళ్మిట్ట** : తెలంగాణ ప్రజల్లో మార్పు మొదలైందని, ముచ్చటగా మూడవసారి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వమే వచ్చిందని, తెలంగాణలో పార్లమెంట్ సీట్లను డబుల్ సాదించిందని బిజెపి నాయకులు కొల పర్శరాములు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి అభ్యర్థుల గెలుపును పురస్కరించుకుని ధూళ్మిట్ట ఉమ్మడి మద్దూరు మండలాలలో బిజెపి పార్టీ ఆద్వర్యంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ధూళ్మిట్ట మండలం తోర్నాలలో బిజెపి నాయకులతో కలసి కొల పర్శరాములు బాణ సంచా కాల్చి సంబరాలు జరిపారు. ఈ సందర్బంగా గ్రామశాఖ అధ్యక్ష కార్శదర్శులు కొల పర్శరాములు, శ్రీనివాస్‌లు మాట్లాడుతూ గెలుపుతో తెలంగాణ ప్రాంతం మరింత అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని బిజెపి పార్టీ నాయకులు కొల పర్శరాములు ఆశాభావం వ్యక్తం చేశారు. ఉమ్మడి మద్దూరు, ధూళ్మిట్ట మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గోంన్నారు.

## గార్లలో పవన్ కల్యాణ్ అభిమానుల సంబరాలు



**ప్రజాపక్షం/ గార్ల** : ఏపి అసెంబ్లీ ఎనికలలో పవన్ కల్యాణ్ ఘన విజయం సాధించడంతో గార్ల మండలంలో పవన్ కల్యాణ్ అభిమానుల సంభరాలు చేసుకున్నారు. గార్ల మండల కేంద్రంలోని స్దానిక నెహ్రు సెంటర్ కూడలిలో పవన్ విజయాని స్వాగతిస్తూ మంగళవారం ఆయన అభిమానులు భాణా సంచా కాల్చి సంభరాలు చేశారు. స్వీట్లు పంపిణి చేసి శుభాకాంక్షలు తేలిపారు. శీలం శెట్టి ప్రవీణ్ ,రూపాన్ శంకర్ , కూసుకుంట్ల ఉపెందర్ రెడ్డి , పసుపులేటి వేకటేష్ ,తాళ్లూరి అనిల్, కృష్ణ , అభిమానులు పాల్గోన్నారు.

# కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



**ప్రజాపక్షం/మద్దూరు/ధూళ్మిట్ట** : గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తా అని చెప్పిన భవనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్ రెడ్డికి ప్రజలు పట్టం కట్టారు. ఇక్కడి ప్రాంత అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ధూళ్మిట్ట, మద్దూరు, కొమురవెల్లి, చేర్యాల మండలాలను కలుపుకుని చేర్యాలను రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామని, అలాగే 2026 డిలిమిటేషన్‌లో చేర్యాలను నియోజకవర్గంగా పునరుద్దరిస్తామని భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి, మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్యల హామీలను ఇక్కడి ప్రజలు నమ్మారని అందుకే పార్లమెంట్ ఎన్నికల్లో భవనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించారని ధూళ్మిట్ట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొల సాయిలు, ధూళ్మిట్ట గ్రామ శాఖ అధ్యక్షులు చెప్యాల అనిల్‌లు అన్నారు. భవనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్ రెడ్డి గెలుపును పురస్కరించుకుని ధూళ్మిట్ట ఉమ్మడి మద్దూరు మండలకేంద్రాలలో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. భవనగిరి పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికైన చామల కిరణ్‌కుమార్ రెడ్డి ఈ సందర్బంగా చెట్కూరి కమలాకర్ యాదవ్ కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మద్దూరు, ధూళ్మిట్ట మండలాల పార్టీ మండల నాయకులు, గ్రామ కార్యకర్తలు తదితరులు పాల్గోంన్నారు.



**ప్రజాపక్షం/కాజీపేట** : వరంగల్ పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య భారీ మెజారిటితో గెలుపొందిన సందర్భంగా డ్యాక్యమెంటరీ రైటర్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో హన్మకొండ రిజిస్ట్రేషన్ కార్యాలయం ఆవరణలో పటాసులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డ్యాక్యమెంటరీ రైటర్స్ అసోసియేషన్ సభ్యులు క్రాంతి, రాహుల్, బండారి బిక్షపతి, ఎండి అరీఫ్, తాజుద్దీన్, ఆయుబ్‌ఖాన్,రమేష్ బాబు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చిట్యాల** : వరంగల్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య గెలుపుతో మండల కేంద్రంలోని ముఖ్య కూడలిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళ అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణుల తో కలిసి బుధవారం వెలువడిన ఎంపీ ఫలితాలలో కడియం కావ్య గెలుపు సంబరాలు బాణసంచాలు పేల్చి స్వీట్ల పంపిణీ చేసి ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, జిల్లా నాయకులు చిలుకల రాజ కొమురు, బుర్ర లక్ష్మణ్ గౌడ్, కొక్కుల సదానందం, గంగాధరి రవీందర్, చిలుముల రాజమౌళి, బుర్ర మల్లేష్, ఆకుల ఆదిరెడ్డి, ఆకుల రవీందర్, సర్వ శరత్, యూత్ టౌన్ అధ్యక్షులు అల్లం రాజు, తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మహాముత్తారం** : పెద్ద పల్లి ఎంపి అభ్యర్థి గడ్డం వంశి కృష్ణ భారీ మెజారిటీతో గెలిచిన సందర్భంగా మహా ముత్తారం మండల కేంద్రంలో బాణా సంచ పేల్చి సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ లింగమల్ల శారద దుర్గయ్య, పిఏసిఎస్ మాజీ చైర్మన్ ముక్కెర రాజమల్లు, మాజీ జెడ్పిటిసి చిడెం బాబు సీనియర్ నాయకులు తాటి లచ్చయ్య, మార్క వెంకటేశ్వర్లు, కమ్మరి రాజయ్య, తాటి పోచయ్య, శ్రీరామ్ రాజబాబు, మహా ముత్తారం మాజీ ఉపసర్పంచ్ వేముల మధుకర్, మాజీ వార్డ్ మెంబర్ దామరకుంట తిరుపతి, మాహా ముత్తారం గ్రామ యూత్ అధ్యక్షుడు మడం ప్రసాద్, యూత్ కాంగ్రెస్ నాయకులు, శ్రీపతి శ్రీను, కార్యకర్తలు పాల్గొన్నారు.